క్లుప్తంగా

ఉర్సు పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి : మండల కేంద్రంలోని శ్రీ హజ్రత్ ఖాజా సయ్యద్ షా యూసుపొద్దీన్ దర్గా 76వ ఉర్సుకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం దేవరకొండలోని ఎమ్మెల్యే బాలునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఉర్సుకు హాజరు కావాలని దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, యూత్ మండలాధ్యక్షుడు గడ్డమీది సాయికుమార్, నారయ్య, నడిపి చంద్రయ్య, చాంద్‌పాషా, చిన చంద్రయ్య, కర్ణాకర్‌రెడ్డి, బాబా షర్ఫొద్దీన్, వెంకటయ్య, బద్దెల సైదులు, యాదగిరి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న కళాకారులు

త్రిపురారం : మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో వైజీఆర్ కేర్ స్వచ్ఛంద సంస్థ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ నర్సింహచారి ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై కళాజాతా కార్యక్రమం నిర్వహించారు. అభినవ ఆర్ట్స్ కళాజాతా బృందం ఎయిడ్స్ ఎలా సోకుతుంది, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాకారులు సాంస్కృతిక నృత్యాలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, గాయత్రి, పరమేష్ లింగస్వామి, పరమేష్, ప్రవీణ్, నర్సింహ, శైలజ కళాజాత బృదం సభ్యులు పాల్గొన్నారు.

మరణించి.. మరొకరికి జీవం పోసి

- బ్రెయిన్‌డెడ్‌కు గురైన యువకుడి అవయవాలు దానం


సందీప్ (ఫైల్)

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన యువకుడు బ్రెయిన్ డెడ్‌కు గురికావడంతో మృతుడి కుటుంబ సభ్యులు అవయవదానం చేసి మరొకరికి జీవం పోశారు. వివరాల్లోకి వెళ్తే.. మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పిట్టల సందీప్(25) ఆదివారం రాత్రి పెద్దవూర నుంచి హాలియా వైపునకు వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. అంబులెన్స్‌లో నల్లగొండ, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా శుక్రవారం బ్రెయిన్ డెడ్‌కు గురయ్యాడు. దీంతో విషయం తెలుసుకున్న జీవన్‌దాన్ సంస్థ ప్రతినిధులు సందీప్ కుటుంబ సభ్యులను అవయ దానానికి ఒప్పించి గుండె, కిడ్నీలు, కాలెయం, కార్నియాలను సేకరించారు. ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి నుంచి సందీప్ గుండెను గ్రీన్ ఛానల్ ద్వారా మెట్రో రైల్‌తో సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి అతి తక్కువ సమయంలో చేర్చి వేరొకరికి అమర్చారు. అవయదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను పలువురు వైద్యులు అభినందించారు. మృతుడికి ఏడాది క్రితమే వివాహం కాగా రెండు నెలల కుమారుడు ఉన్నాడు.

రాజకీయాలకు అతీతంగా పథకాలు అందించాలి


జప్తివీరప్పగూడెంలో ఇంటింటి సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : రాజకీయాలకు అతీతంగా ప్రతీ పేదవానికి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్ అన్నారు. మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడంలో శనివారం ప్రజా సమస్యల అధ్యాయన పోరుయాత్రలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఉన్న వెంకటేశ్వర్లు, నాగరాజు, అంజయ్య, చిరంజీవి, మధు, జానయ్య, పాల్గొన్నారు.

దేవాలయ వార్షికోత్సవం

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని గూడూరు గ్రామంలో ఈ నెల 9 (ఆదివారం) సీతారామాంజనేయస్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు శనివారం విలేకరులకు తెలిపారు. ఆదివారం 12గంటలకు శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోత్సవాలను జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి

మిర్యాలగూడ టౌన్ : మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో మెప్మా ఆర్పీలు, సమభావన సంఘాలతో మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సభకు వెళ్లే వాహనాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల సంక్షేమంతో పాటు వారు ఆర్థికంగా ఎదిగే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వారికి బస్సులను కూడా ఇచ్చేందుకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మెప్మా టీ ఎంసీ పాతేపాక బక్కయ్యయ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోదాల జానకిరాంరెడ్డిలతో పాటు పలువురు ఆర్పీలు, సమభావన సంఘాల మహిళలు తదితరులున్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బీఎస్ఎన్ సుమబాల, స్పెసల్ మెజిస్ట్రేట్ శ్రీదేవిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కేక్‌ను కట్ చేయడంతో పాటు మహిళా న్యాయమూర్తులు సుమబాల, శ్రీదేవిలను సత్కరించిన అనంతరం ఏపీపీఓ దీపారాణి, మహిళా న్యాయవాదులు సిబ్బందిని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా సామాజిక వేత్త డాక్టర్ జాడీ రాజు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి , ఉపాధ్యక్షులు ఇబ్రహీం , కోశాధికారి ఎంవీ పవన్‌కుమార్, ప్రభుత్వ న్యాయవాదులు వెంకట్‌రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

పలు కార్యాలయాల్లో..

మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ మహిళఋా విభాగం నాయకురాలు, తెలంగాణ ఉద్యమనాయకురాలు షాహనాజ్ బేగంను మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు ఘనంగా సత్కరించారు. పణంలోని అభ్యాస్ స్కూల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ వంగాల నిరంజన్‌రెడ్డి పుష్పలతను శాలువాలతో సత్కరరించారు. అనంతరం మహిళా దినోత్సవ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. పట్టణంలోని ఎస్ఎస్‌పీ క్యాంపులో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా పతాంజలి యోగా సాధకులు ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు లక్ష్మయ్య, కోల సైదులు, దయాకర్‌రెడ్డి, రాజయ్య, గోవర్దన్‌రెడ్డి, సూర్యారావు, శంకర్‌నాయక్, వీరారెడ్డి తదితరులున్నారు. అలాగే పట్టణంలోని బైపాస్ రోడ్డులోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయులను మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. అనంతరం డీసీసీ చైర్మన్ శంకర్ నాయక్ మాట్లాడారు. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కెమిస్ట్రీ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ కేతావత్ ప్రమీల, లలితబాయి, సరోజ, రమ్యశ్రీ, బుజ్జి, నీలా, రంజిత, సుగుణ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బంజార ఉద్యోగుల సంఘం నాయకులు దశరథనాయక్, కిషన్ నాయక్, మక్లానాయక్, శ్రీనివాస్‌నాయక్, సైదానాయక్, వెంకట్రామానాయక్, బద్దునాయక్, రాంసింగ్‌నాయక్ తదితరులున్నారు.


మిర్యాలగూడ టౌన్: ఇందిరా మహిళా శక్తి సభకు వెళ్లే బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. చిత్రంలో అధికారులు


హాలియా : సన్మానం పొందిన మహిళలతో మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు


మిర్యాలగూడటౌన్: కేక్ కట్ చేస్తున్న జడ్జి


హాలియా : మహిళలను సన్మానిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి. సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

హాలియా : మహిళలు లేనిదే సమాజం లేదని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా శనివారం హాలియా పట్టణంలో మహిళలను శాలువాతో వారు ఘనంగా సత్కరించి మాట్లాడారు. సమాజంలో సగభాగానికి పైగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, పేరూర్ దేవస్థాన చైర్మన్ కొండారెడ్డి, నాయకులు వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు. హాలియా కార్పెంటర్ యూనియర్ సంఘం అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి ఆధ్వర్యంలో శనివారం హాలియా పోలీస్‌స్టేషన్‌లోని మహిళా పోలీస్ సిబ్బందిని హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ సతీష్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. విధంగా మండలంలోని పాలెం సమీపంలో ఉన్న వజ్రతేజ రైస్ ఇండస్ట్రీస్ సంస్థ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి ఆధ్వర్యంలో మిల్లులో పని చేస్తున్న మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్ ఆధ్వర్యంలో అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం, నాయుడుపాలెం, కొట్టాల, హజారిగూడెం గ్రామాల ఆశా వర్కర్లను శాలువాతో ఘనంగా సత్కరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక మహిళలను శాలువాతో ఘనంగా సత్కరిం


హాలియా : మహిళా పోలీసులను సన్మానిస్తున్న ఎస్ఐ సతీష్‌రెడ్డి


మిర్యాలగూడ టౌన్: మహిళలను సన్మానిస్తున్న డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్

నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు మహిళ అధికారులను సన్మానించారు. బహుమతులు అందజేశారు.

ఎస్‌కెఎస్ పాఠశాలలో..

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఎస్‌కెఎస్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాన్సిరాణి, ప్రసన్న జ్యోతి, రేణుక, కల్యాణి, పుష్ప, గీత, కాంతమ్మ, కౌసల్య, నాగలక్ష్మి, బ్లెసి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుళ్లకు సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం మహిళా కానిస్టేబుల్ రాణి, నాగ సంధ్య, శిల్పలను ఎస్ఐ రామ్మూర్తి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సీత్యానాయక్, హెడ్‌కానిస్టేబుల్‌జగన్, రైటర్ వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి, రాము, నాగరాజు, బాలాజి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత అన్నారు.శనివారం దేవరకొండ కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదులు ,ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.ఎస్ హరీష్‌బాబు,సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పి.చెన్నయ్య,న్యాయవాదులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ అర్బన్ : మహిళా దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

డిండి : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎస్ఐ రాజు అన్నారు. శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్స్‌ను నాయకులతో కలిసి ఎస్ఐ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉస్సేన్, కాశయ్య, తిరుపతి, శ్రీను, నాయకులు ఏటి కృష్ణ గోవర్దన్, సందీప్, సాలయ్య పాల్గొన్నారు.


మిర్యాలగూడటౌన్ : షహనాజ్‌బేగంను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు


మిర్యాలగూడ అర్బన్ : జనయిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..


అడవిదేవులపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ కార్యదర్శి దుర్గయ్య


దేవరకొండ : సీనియర్ సివిల్ జడ్జిని సన్మానిస్తున్న న్యాయవాదులు


డిండి: మహిళా కానిస్టేబుల్స్‌ను సన్మానిస్తున్న అధికారులు, నాయకులు


హాలియా : వజ్రతేజ రైస్ మిల్లులో ..


కొండమల్లేపల్లి : కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు


మిర్యాలగూడ అర్బన్ : సీపీఐ కార్యాలయంలో..

పద్మశాలి మహాసభను జయప్రదం చేయాలి

దేవరకొండ : హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న పద్మశాలి మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని కోదండ రామాలయం నుంచి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీ మహాసభకు దేవరకొండ నుంచి పద్మశాలీలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల ఆంజననేయులు, పులిపాటి నర్సింహ, గాజుల మురళి, అంకం చంద్రమౌళి, రావిరాల వీరయ్య, వనం బుచ్చయ్య, పగిడిమర్రి నాగరాజు, గాజుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత


పరీక్ష సామగ్రి అందజేస్తున్న సభ్యులు

చందంపేట : పదవ తరగతి వార్షిక పరీక్షల ఈనెల 21 నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో విద్యార్థులు మనోధైర్యంతో పరీక్షలకు సిద్ధం కావాలని సీఎస్(ఛాలెంజ్ ఫర్ సక్సెస్) ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి పేర్కొన్నారు. శనివారం సీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, చిత్రియాల హైస్కూల్, తెల్దేవర్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో ఆల్ ది బెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో చందర్, చిత్రియాల హెచ్‌ఎం మల్లేష్‌నాయక్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి


స్పోర్ట్స్ మీట్ ప్రారంభిస్తున్న ఎన్‌వీటీ

దేవరకొండ : క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాల నర్సింహారెడ్డి అన్నారు. పట్టణంలోని అసోషియేషన్ భవనంలో శనివారం ప్రారంభమైన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం 100, 200 మీటర్ల పరుగు పందెంతోపాటు మ్యూజిక్ చేర్ వంటి ఆటల పోటీలను నిర్వహించారు. క్రీడా పోటీల్లో 26 టీంలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌గౌడ్, నీరంజన్, ఉమామహేశ్వర్, పంతులాల్, అమర్, వైఎస్ కర్ణాకర్ పాల్గొన్నారు.

మనువాదమే మహిళల అణిచివేతకు కారణం

నల్లగొండ టౌన్ : మనువాదమే మహిళల అణిచివేతకు కారణమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్‌లో మనువాదం మహిళలు అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. మహిళలు తమహక్కుల సాధనకై ఐక్యంగా నిలబడి సాధించినరోజన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, ఖమ్మంపాటి శంకర్, కిరణ్, శిరీష, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోరికలు తీర్చే తల్లి సాగర్‌మాత

నాగార్జునసాగర్ : ఎందరో భక్తులకు దర్శనం ఇస్తూ కోరిన కోరికలు తీర్చే తల్లి సాగర్‌మాత అని ఆంధ్రప్రదేశ్ నెల్లూరి పీఠాధిపతులు డాక్టర్ పిల్లి అంతోని ఉద్బోధించారు. రెండో రోజు శనివారం ఆయన సాగరమాత ఆలయంలోని జపమాల క్షేత్రంలో అలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాల సాగర్ ఆధ్వర్యంలో జరిగిన సమష్టి దివ్యబలిపూజలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందకరమైన విషమన్నారు. అమ్మ ప్రేమ, అనురాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరితో ప్రేమతో మెలగాలన్నారు. గర్వం, అహంకారంతో ఉంటే దేవునికి దూరంగా బ్రతుకుతామన్నారు. మరియమాత మన మధ్యలో నిలిచి మనల్ని కాపాడుతుందన్నారు. మరియమాత తనను తను తగ్గించుకొని మనల్ని దేవుని మార్గంలో నడిపిస్తుందన్నారు. రాత్రి సాగర్‌మాత బృందంతో సాగర్‌మాత మహిమలు బుర్రకథ, ఆర్‌సీఎం స్కూల్, మాచర్ల సెయింట్‌ఆన్స్ ఇంగ్లీషు మీడియం , సెయింట్ జోసఫ్ స్కూల్ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, 9గంటలకు శిలువ ధారి బైబిల్ నాటకం ప్రదర్శించారు.


భక్తులనుద్దేశించి ప్రసంగిస్తున్న పీఠాధిపతి డాక్టర్ పిల్లి అంతోని

సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి


మలపరాజుగూడెంలో ఎండిపోతున్న వరి పొలాలను పరిశీలిస్తున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

వేములపల్లి(మాడుగులపల్లి) : డీ -40 కాల్వ ద్వారా సాగునీటిని అందించి మండలంలో ఎండిపోతున్న వరిపొలాలను కాపాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మాడుగులపల్లి మండలంలోని మలపరాజుగూడెంలో ఎండిపోతున్న వరి పంటపొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి సాగుచేసిన వరిపొలాలు పొట్టదశకు చేరుకోగా నీరందకపోవడంతో ఎండిపోతున్నాయని దీంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. డీ 40 కాల్వ ద్వారా సాగునీరు అందక మండలంలోని కొత్తగూడెం, గుర్రప్పగూడెం, ఇందుగుల, మలపరాజుగూడెం, సీత్యాతండా తదితర గ్రామాల్లోని చివరి భూముల్లో సాగు చేసిన వరి పంట నిలువునా ఎండిపోతుందన్నారు. కాల్వ ద్వారా నీరందించి ఎండిపోతున్న వరి పొలాలను కాపాడాలన్నారు. ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రొండి శ్రీనివాస్, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, పుల్లెంల శ్రీకర్, పఠాని శ్రీను, బొమ్మకంటి అంజయ్య, జూకూరు నాగయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, నాగమణి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో దీర్ఘకాలిక కేసులు పరిష్కారం

మిర్యాలగూడ టౌన్ : దీర్ఘకాలిక కేసులను తక్షణమే పరిష్కరించేలా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి జి. వేణు, సీనియర్ సివిల్ జడ్జీ సుజిత్, స్పెషల్ మెజిస్ట్రేట్ శ్రీదేవి అన్నారు. శనివారం స్థానిక కోర్టు అవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. లోక్‌అదాలత్ ద్వారా తమ సమస్యల పరిష్కారం రాజీమార్గమే రాజమార్గంగా ఉంటుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇచ్చిన తీర్పే అంతిమ తీర్పు అవుతుందన్నారు. ఈ లోక్‌అదాలత్ వచ్చే అవకాశాలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ న్యాయవాదులు గోదాల వెంకట్ రెడ్డి, మట్టపల్లి శ్రీధర్, దీపారాణి, లోక్‌అధాలత్ సభ్యులు కొంక వెంకన్న, మేక పున్నారెడ్డి, సుశ్మీత, ఎస్‌ఆర్‌కు ప్రభాకర్, మల్లేష్, గంగా భవానిలతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

నిడమనూరు సివిల్ కోర్టులో లోక్ అదాలత్

త్రిపురారం : నిడమనూరు మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీపడిన కేసులు 35, జరిమాన వేసిన కేసులు 196, డ్రంక్ అండ్ డ్రైవ్ 386, పిట్టి కేసులు 33, ఎక్సైజ్ కేసులు 11 కేసులకు జడ్జి స్వప్న తీర్పు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ ఉన్నం వీరయ్య, న్యాయవాదులు రాజు, బొల్లం శ్రీనివాస్, పొదిల శ్రీనివాస్, పెద్దబోయిన శ్రీనివాస్, వెంకన్న నాయక్, వినోద్, నాగరాజు, సత్యనారాయణ, మటయ్య, సతీష్, జయమ్మ, ప్రాసిక్యూషన్ పీపీ సాధన, లైజన్ ఆఫీసర్ అలి అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి జి. వేణు

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత అన్నారు. శనివారం దేవరకొండ కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆమె మాట్లాడుతూ 671కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.ఎస్ హరిష్‌బాబు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పి.చెన్నయ్య, న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, లోహిత్ రెడ్డి, రమాశంకర్, షౌకత్ అలీ,ఉమామహేష్,వనం జగదీష్, ఇడెం రవికుమార్, న్యాయవా దులున్నారు.


రోడ్డు ప్రమాదంలో చేయి కోల్పోయిన మీనాకు డిమాండ్ పత్రాన్ని అందజేస్తున్న న్యాయమూర్తులు


దేవరకొండ : మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత

యూత్ డిక్లరేషన్ అమలులో విఫలం

వేములపల్లి(మాడుగులపల్లి) : ఎన్నికల సమయంలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీవైఎఫ్ఐ నాయకులు విమర్శించారు. . శనివారం మాడుగులపల్లి మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. అధికారంలోకి రాగానే యూత్ డిక్లరేషన్‌ను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అమలు చేయలదేన్నారు. వెంటనే ప్రభుత్వం నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీకర్, రమేష్, ప్రశాంత్, సతీష్, గురుస్వామి, నాగయ్య పాల్గొన్నారు.


డీవైఎఫ్ఐ సభ్యత్వం అందజేస్తున్న పఠాని శ్రీను